ప్రజాశక్తి
మంగళవారం 5 మార్చి 2024

విశాఖపట్నం

అనకాపల్లి

నిరసన తెలుపుతున్న ఇంజినీర్లు

ఇరిగేషన్ ఇంజినీర్ల నిరసన

ప్రజాశక్తి - విశాఖపట్నం : కోర్టు ఆదేశాల ప్రకారం ఇంజినీర్లకు ఉద్యోగోన్నతులు కల్పించాలని ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ఇంజినీర్ల అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఉద్యోగోన్నతుల కల్పనలో జరుగుతున్న జాప్యంపై అసోసియేషన్ ఆధ్వర్యాన ఉత్తరాంధ్ర ఛీఫ్ ఇంజినీర్ కార్యాలయం వద్ద సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఇంజినీర్లంతా నిరసన తెలిపారు. కొన్ని నెలలుగా వివిధ రూపాల్లో పోరాడినప్పటికీ ఉద్యోగోన్నతుల కల్పనలో ఎటువంటి పురోగతీ లేకపోవడం విచారకరమని నాయకులు అన్నారు. ప్రమోషన్లు లేక జోన్-1లో ఇంజినీర్లు నష్టపోతున్నారని తెలిపారు. ఇంజినీర్లు తమ పోరాట కార్యాచరణలో భాగంగా మార్చి ఒకటి నుంచి మూడు వరకు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారన్నారు. సోమవారం నిరసన చేపట్టామని, మంగళవారం నుంచి గురువారం వరకు భోజన విరామ సమయంలో కార్యాలయాల వద్ద ప్రదర్శనలు నిర్వహించనున్నామని వెల్లడించారు. ఈ నెల 7న విజయవాడ ఇఎన్‌సి కార్యాలయం వద్ద తలపెట్టిన మహా ధర్నాకు జోన్-1 ఇంజినీర్లు హాజరుకావాలని అసోసియేషన్ అధ్యక్షులు గురుగుబెల్లి రామచంద్ర రావు కోరారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే 8 నుంచి సహాయ నిరాకరణ కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు కెవిఎన్.స్వర్ణకుమార్, రాజేంద్ర, ఇఇ, డిఇఇ, ఎఇఇలు పాల్గొన్నారు.

సరుకు రవాణా కోసం విపిఎ ఒప్పందం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ పోర్టు అథారిటీ సరుకు రవాణాలో భాగంగా జాతీయ సాంకేతిక కేంద్రం (ఎన్‌టిసిపిడబ్ల్యుసి)తో వెసెల్ మేనేజ్మెంట్ సిస్టంలో పరస్పర అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ మేరకు సోమవారం పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు, ఎన్‌టిసిపిడబ్ల్యుసి ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ డి.కుమార్ రాజులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఆధునిక సరుకు రవాణాలో వెసెల్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ అత్యంత కీలకమైన అంశంగా అధికారులు చెబుతున్నారు. ఈ ఒప్పందం విలువ 14.03 కోట్లు. పదేళ్లపాటు కొనసాగనుంది. కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్ కుమార్ దుబే, డిప్యూటీ కన్సర్వేటర్ కెప్టెన్ టి శ్రీనివాస్, పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

వైసిపికి గుణపాఠం తప్పదు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రానున్న ఎన్నికల్లో కాపులు వైసిపికి తగిన బుద్ధి చెబుతారని జనసేన జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు అన్నారు. సోమవారం నగరంలోని హోటల్ మేఘాలయలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఒక కులం వారితో అదే కులానికి చెందిన వారిని తిట్టిస్తున్నారని తెలిపారు. పవన్ అధికారంలోకి వచ్చి ఏమైనా చేయకపోతే ప్రశ్నించవచ్చునన్నారు. పిఠాపురం కాలనీ రోడ్డులోని తోపుడుబండ్ల తొలగింపుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు జవాబు ఇవ్వడానికి ఇదే సమావేశంలో పాల్గొన్న జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ కాసేపు తడబడ్డారు. తర్వాత మాట్లాడుతూ వేరే దగ్గర మార్కెట్ ప్లేస్ చూపించామని, అక్కడికి వెళ్లాలని చెప్పానని అన్నారు. సమావేశంలో పార్టీ చోడవరం నియోజవర్గం ఇన్‌ఛార్జి రాజు పాల్గొన్నారు.

'కోడ్' కూసే వేళ శంకుస్థాపనలా !

◆ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణపై మాటిస్తారా ?

◆ నేడు విశాఖకు సిఎం జగన్ రాక నేపథ్యంలో సర్వత్రా చర్చ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రం ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ.. నేడో రేపో ఎలక్షన్ కోడ్ కూసే సమయాన.. విశాఖలో సుమారు రూ.1500 కోట్ల విలువైన స్కిల్ డవలప్‌మెంట్ ప్రాజెక్టులకు 'భవిత' పేరిట రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపనలు చేయడంపై అంతటా చర్చ జరుగుతోంది. పారిశ్రామిక ప్రముఖుల ఇంటరాక్షన్‌లతో ఎపి గ్రోత్ ఇంజిన్ అయిపోతుందా ? అన్న వాదనలూ వినిపిస్తున్నాయి. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి విశాఖకు విచ్చేస్తున్నారు. ఉదయం 11 గంటలకు నగరంలోని రుషికొండలోగల రాడిషన్ బ్లూ హోటల్‌లో 'విజన్ వైజాగ్' పేరుతో పరిశ్రమలు, పర్యాటకం, హాస్పిటల్స్, హోటల్స్, మౌలిక సదుపాయాలు మొదలైన రంగాలకు చెందిన సుమారు 2000 మంది పారిశ్రామికవేత్తలతో జగన్ తొలుత సమావేశమవుతారు. దీనికి మీడియాకు ప్రవేశం లేదు. ఆ తర్వాత మధ్యాహ్నం ఒంటి గంటకు నగరంలోని పిఎం.పాలెం కన్వెన్షన్ సెంటర్‌లో 'భవిత' పేరుతో నైపుణ్యాభివృద్ధిలో భాగంగా రూ.1500 కోట్ల విలువైన ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు చేయనున్నారు. అయితే, విశాఖలో నిజమైన ప్రజాసమస్యగా ముందుకొచ్చిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు తగ్గట్టుగా జగన్ ఏం మాటిస్తారు ? అనే చర్చ సర్వత్రా నడుస్తోంది.

బాబు చెప్పుల్లోనే కాలు దూరుస్తున్న జగన్

విజన్ డాక్యుమెంట్ల పేరుతో చాలా సంవత్సరాల పాటు మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత రాష్ట్రంలో ఎలాంటి ప్రచారం చేసుకున్నారన్నది ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. వన్ టు వన్ మీట్‌లు, ఇంటరాక్షన్‌లు వంటివి గతంలో ఖరీదైన హోటళ్లలో బాబూ చేశారు. సిఐఐ సదస్సులు నిర్వహించి రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చేస్తాయంటూ గొప్పలకు పోయిన సంగతి ప్రజలు మరచిపోలేదు. తాజాగా వైఎస్ జగన్ కూడా 'విజన్ ఎపి, రాష్ట్రానికి విశాఖ గ్రోత్ ఇంజిన్' వంటి పేర్లతో ఎన్నికలకు ముందు హడావుడి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు విశాఖ గ్రోత్ ఇంజిన్ అన్నది కొత్తగా కనుగొన్న విషయం కానేకాదు. ఇక్కడగల పారిశ్రామిక ప్రాంతం, విశాలమైన సాగర తీరం, సహజసిద్ధమైన ఓడరేవు, రైల్వేలతో ఈ పేరు విశాఖకు ఎప్పుడో సొంతమైంది. ఇక్కడ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం కార్మికవర్గం, ప్రజలు విశాఖ కేంద్రంగా మూడేళ్లుగా పోరాడుతున్నా వైసిపి ప్రభుత్వం కేంద్రంలోని మోడీని ప్రైవేటీకరణ చేయొద్దని గట్టిగా అడగలేకపోయింది. విశాఖకు స్టీల్‌ప్లాంటే గ్రోత్ ఇంజిన్ అన్న విషయాన్ని చెప్పలేక నాలుగేళ్లలో చతికిలపడిందనడంలో ఎలాంటి సందేహమూ లేదు. రైల్వే జోన్‌కు కేంద్రం ఆటంకాలు పెడుతున్నా సిఎంగా స్పందించిన దాఖలా లేదు.

రాష్ట్ర యంత్రాంగం, మంత్రులూ ఇక్కడే...

ఫైవ్ స్టార్ హోటళ్లు, ఇనార్బిట్ మాల్స్, మెట్రో రైలు గురించిన ప్రస్తావనలూ తాజా కార్యక్రమంలో ఉంటాయి. సిఎంతో పాటు రాష్ట్ర మంత్రులు, వివిధ శాఖలకు చెందిన రాష్ట్ర ముఖ్య, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సీనియర్ ఐఎఎస్‌లూ మంగళవారం విశాఖలో సమీక్షల్లో పాల్గొంటారు. వెంకోజీపాలెం నుంచి మారియట్ హోటల్ వరకూ ప్రత్యామ్నాయ రహదారి నిర్మాణానికి వర్చువల్‌గా సిఎం శంకుస్థాపన చేపడతారు. మధురవాడకు

ఏర్పాట్లును పరిశీలిస్తున్న అమర్‌నాథ్, అధికారులు

కణితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (కెబిఆర్) నుంచి నీటి సరఫరా ప్రాజెక్టు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటుకు భూమిపూజ చేయనున్నారు. స్కిల్ డవలప్‌మెంట్‌లో భాగంగా రూ.98 కోట్లతో అభివృద్ధి చేసిన ఐటిఐలు, పాలిఎక్నికల్ కాలేజీలను ప్రారంభిస్తారు. ఫార్మా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం ఉంటుంది. ఈ సమావేశమే కీలకమని ప్రభుత్వ అధికారులు, మంత్రులు చెబుతున్నారు. ఎంఒయులు, ఇంటరాక్షన్‌లు ఈ సందర్భంగా అధికార యంత్రాంగం రాడిసన్ బ్లూలో ఏర్పాటు చేసింది. పిఎం.పాలెం కన్వెన్షన్ సెంటర్‌లో ఆహూతులను ఉద్దేశించి 20 నిమిషాల పాటు సిఎం మాట్లాడనున్నారు.

సిఎం పర్యటన షెడ్యూల్ ఇలా..

ఎంవిపి.కాలనీ : సిఎం జగన్ మంగళవారం ఉదయం 9:40 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుండి బయలుదేరి 10:30 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అనంతరం అక్కడ నుండి 10:35 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 10:45 గంటలకు మధురవాడలోని ఐటి హిల్ నెంబర్ 3లోని హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతినిధులతో సమావేశమై 10:50 గంటలకు అక్కడి నుండి బయలుదేరి 11:00 గంటలకు రుషికొండ వద్ద ఉన్న రాడిసన్ బ్లూ హోటల్‌కు చేరుకుని 11:00 నుండి 12:30 వరకు 'డెవలప్మెంట్ డైలాగ్ అన్విలింగ్ అఫ్ విజన్ విశాఖ' సదస్సులో పాల్గొంటారు.

అనంతరం 12:35 గంటలకు అక్కడ నుండి బయలుదేరి 12:45 గంటలకు పిఎం.పాలెంలోని వైజాగ్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుని 12:45 గంటల నుండి 01:50 గంటల వరకు స్కిల్ డెవలప్‌మెంట్, సీడాప్ ఆధ్వర్యంలో నిర్వహించే 'ద కాస్ క్యాడ్డింగ్ స్కిల్స్ పరదిగ్మ భవిత' కార్యక్రమంలో పాల్గొంటారు. 1:55 గంటలకు అక్కడి నుండి బయలుదేరి 2:05 గంటలకు మధురవాడలోని ఐటి హిల్ నెంబర్ 3లోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుండి 2:10 గంటలకు బయలుదేరి 2:20 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు చేరుకొని 2:30 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం వెళ్తారు.

ఏర్పాట్లు పరిశీలన

రాడిసన్ బ్లూ హోటల్‌లో జరుగుతున్న ఏర్పాట్లును రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సోమవారం పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు చేశారు.

పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

కెజిహెచ్‌లో అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కెజిహెచ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సోమవారం పరిశీలించారు. చిన్న పిల్లల ఐసియు వార్డు ఆధునికీకరణ పనులను పరిశీలించిన ఆయన రెండు రోజుల్లో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఒపి గేట్ వద్ద జరుగుతున్న ఆర్చ్ నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. ఆయన వెంట కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్, విఎంఆర్‌డిఎ అధికారులు పాల్గొన్నారు.

సిఐటియు పోరాట ఫలితంగా సంత ఏర్పాటు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ : జివిఎంసి 22వ వార్డు పిఠాపురం కాలనీలో 200 కుటుంబాలకు ఆధారమైన సంత కోసం సిఐటియు చేపట్టిన పోరాటం ఫలించింది. సంత వ్యాపారస్తులను, వీధి విక్రయదారులను వార్డు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ తొలగించి నాలుగు వారాలు అవుతోంది. వారి వ్యాపారాలపై పలుమార్లు ఆయన దాడి చేశాడు. ఈ క్రమంలో సంతను కొనసాగించాలని సిఐటియు నాయకత్వంలో చిరు వ్యాపారస్తులు పోరాడారు. దీంతో ఆటోమోటీవ్ ఎదురుగా వున్న కరెంటు ఆఫీస్ రోడ్డులో సోమవారం సంతకు అనుమతి దక్కింది. ఈ నిర్ణయాన్ని సిఐటియు మద్దిలపాలెం జోన్ కమిటీ స్వాగతిస్తోందని సంఘం జోన్ కోశాధికారి వి.కృష్ణారావు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. అయితే ప్రస్తుతం చూపించిన రోడ్డులో సంత వ్యాపారులకు ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుందన్నారు. వార్డు ప్రజలకు ఎటువంటి అసౌకర్యమూ లేకుండా పిఠాపురం కాలనీ, కళాభారతి మార్గంలోనే సంతకు తగిన ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు.

కళా భారతి రోడ్డులోనే సంత, తోపుడుబండ్లు కొనసాగించాలని ధర్నా

22వ వార్డు పిఠాపురం కాలనీ కళాభారతి రోడ్డులోనే సంత, తోపుడుబండ్లు కొనసాగించాలని సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సంత వ్యాపారస్తులు ధర్నా చేపట్టారు. వారికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మద్దతు తెలిపారు వ్యాపారాలను జనసేన కార్పొరేటర్ తొలగించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కృష్ణారావు, కె.కుమారి, సంత వ్యాపారస్తులు చందు, శ్రీను పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న చిరు వ్యాపారులు

ఇళ్ల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలను స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవరం స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ పంపిణీ చేశారు. అలాగే మొదటి విడత అతుకుబడి (డి-పట్టా) భూములకు వచ్చిన ఫ్రీ హోల్డింగ్ పట్టాలు, ల్యాండ్ పూలింగ్‌నకు సంబంధించిన రిజిస్ట్రేషన్ దస్తావేజులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు, వైసీపీ నాయకులు సబ్బవరపు ముత్యాల నాయుడు, కాపుశెట్టి శేషుబాబు, వడ్డాది అప్పలరాజు, బైలపూడి దేముడుబాబు, బండారు శ్రీనివాసరావు, యడ్ల నాయుడు, ఉగ్గిన గంగు నాయుడు, తహసీల్దార్ జె.చలమయ్య, ఆర్ఐ వీరయ్య, జిల్లా వీఆర్వోల సంఘ అధ్యక్షులు ఎస్‌టి.రామకాసు, రెవెన్యూ సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

ఆడిటోరియం నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లిలోని దేవితల్లి ఆలయం ఎదురుగా ఉన్న స్థలంలో సుమారు రూ.90 లక్షలు ప్రభుత్వ నిధులతో ఆడిటోరియం, సామాజిక భవన నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కర్రి సత్యం, ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, నాయకులు వి.సింహాచలం నాయుడు, గండిపడాల అప్పలరాజు, కెవి.రమణ, సోమిరెడ్డి పేర్‌నాయుడు, గుండు రాంబాబు పాల్గొన్నారు.

చేసిన అభివృద్ధిని తెలియజేయండి

ప్రజాశక్తి- కె.కోటపాడు : వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, జెడ్పిటిసి ఈర్లే అనురాధ కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో వైసిపి సర్పంచులు. ఎంపీటీసీలు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలన్నీ 99 శాతం వరకు అమలు చేసినట్లు చెప్పారు.

స్పందన అర్జీలకు స్పష్టమైన జవాబివ్వాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : స్పందన కార్యక్రమంలో సమర్పించే దరఖాస్తులకు స్పష్టమైన సమాధానాలివ్వాలని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 293 రదఖాస్తులు రాగా, వాటిని జెసితో పాటు అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, డిఆర్ఓ బి.దయానిధి, కెఆర్‌సిసి ఉప కలెక్టరు ఎస్‌విఎస్.సుబ్బలక్ష్మి, భూసర్వే సహాయ సంచాలకులు ఎస్.గోపాలరాజ స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

స్థానిక ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్పీ మురళీకృష్ణ బాధితుల సమస్యలను సానుకూలంగా విని, ఫిర్యాదులను స్వీకరించారు. చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్పీ కార్యాలయంలో 47 ఫిర్యాదులు వచ్చాయి.

రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు గాయత్రి విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి -కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం శ్రీగాయత్రీ స్కూల్లో 5వ తరగతి చదువుతున్న టి.లక్ష్మణ షణ్ముఖ రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికయ్యాడు. విశాఖపట్నం విస్వేము ఎడ్యో టక్ ఆధ్వర్యాన అనకాపల్లి ఏడీ స్కూల్లో ఈ నెల 3న నిర్వహించిన అబాకస్ జిల్లా స్థాయి పోటీలలో లక్ష్మణ షణ్ముఖ ప్రథమ స్థానం సాధించి, ఈ నెల 10న విజయవాడలో జరుగు రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు అర్హత సాధించినాడు. ఈ సందర్భంగా టి.లక్ష్మణ షణ్ముఖను పాఠశాల కరస్పాండెంట్ బి.రామ్ కుమార్, హెచ్‌ఎం వై.నగేష్, అబాకస్ ఉపాధ్యాయులు పి.లలిత, పి.కలయి సెల్వి తదితరులు అభినందించారు.

ప్రతిభ కనబర్చిన లక్ష్మణ షణ్ముఖను అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ తదితరులు

మల్ల సత్యనారాయణ — పోరాట స్ఫూర్తి మరువలేనిది

సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

వర్ధంతి కార్యక్రమంలో మల్ల సత్యనారాయణ కుటుంబంతో లోకనాథం తదితరులు

ప్రజాశక్తి- అనకాపల్లి

కార్మికుల సమస్యలపై స్పందిస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కీర్తిశేషులు కామ్రేడ్ మల్ల సత్యనారాయణ చూపిన పోరాట స్ఫూర్తి మరువలేనిదని, దానిని కార్యకర్తలు అందిపుచ్చుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం అన్నారు. సిపిఎం నాయకులు మల్ల సత్యనారాయణ ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం వారి స్వగృహంలో జరిగిన కార్యక్రమానికి లోకనాథం హాజరై సత్యనారాయణ సతీమణి సరోజినీ, కుమారులు జగదీష్, సుందరవాసులను పరామర్శించారు. అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి, జనసేన నాయకులు కొణతాల రామకృష్ణ, టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ పీలా గోవింద సత్యనారాయణ తదితరులు సత్యనారాయణ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొణతాల వెంకటరావు, కాంద్రేగుల సత్యనారాయణ, మల్ల అచ్చుయ్య, బొడ్డేడ అప్పలస్వామి నాయుడు, సిపిఎం మండల కన్వీనర్ గంట శ్రీరామ్, ఐద్వా నాయకురాలు సుభాషిణి, విశాఖ స్టీల్ సిఐటియు నాయకులు జె.అయోధ్యరామ్, సత్యనారాయణ కుమారులు జగదీష్, అన్నదమ్ములు పాల్గొన్నారు.

మల్ల సత్యనారాయణ హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ ప్రారంభం

మల్ల సత్యనారాయణ ప్రథమ వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ మల్ల సత్యనారాయణ హెల్త్ కేర్ ఆర్గనైజేషన్‌ను ప్రారంభించారు. దీనిని ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.రామ్మూర్తి, సత్యనారాయణ సతీమణి సరోజినీ, కుమారులు జగదీష్, సుందర్ వాసులతో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించడానికి అవసరమైన అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఆర్గనైజేషన్ పనిచేస్తుందని చెప్పారు. జగదీష్, సుందర్ వాసు మాట్లాడుతూ తమ తండ్రి సత్యనారాయణ అణగారిన వర్గాల సమస్యలపై పోరాటం చేశారని, ఆయన స్ఫూర్తితో ప్రజలకు ఆరోగ్యంపైనా, ఆహారంపైనా అవగాహన కల్పించడం, వైద్య పరీక్షలు చేయడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ సోదరులు మహేశ్వరరావు, జగన్మోహన్రావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ పోస్టులు అమ్ముకున్న కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోవాలని ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి

మున్సిపాలిటీలో ఇంటి దగ్గర చెత్తను తీసుకుని క్లాప్ బల్లులో వేయడానికి కాంట్రాక్టు పద్ధతిలో 27 లుడర్స్‌ను తీసుకున్న సందర్భంలో దీని కోసం ఒక్కక్కరి నుంచి రూ.70 వేల నుంచి లక్ష రూపాయలు వరకు అక్రమంగా వసూలు చేసిన కాంట్రాక్టురు, మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం అనకాపల్లిలో మున్సిపల్ కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై కార్మికుల నుండి అక్రమ వసూళ్ళకు పాల్పడడం దారుణమన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ వర్కర్లుగా పనిచేసి మృతి చెందిన, రిటైర్మెంట్ అయిన వారి వారసులకు ఆ పోస్టులు ఇవ్వాలని కోరారు. లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రుత్తల శంకర్రావు, కార్మికులు యేసు రాజు, శివ కుమార్, అజయ్, సంతోష్, నాగరాజు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

అలరించిన హాస్యవల్లరి

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో వైఎంవిఏ శ్రీధరాల వెంకటరమణ హాల్‌లో ఏర్పాటు చేసిన హాస్యవల్లరి అత్యంత రసరమ్యంగా ప్రేక్షకులను అలరించింది. కార్యక్రమంలో భాగంగా విజయబాబు మాస్టర్ ఈల పాటతో ఆకట్టుకున్నారు. విశాఖపట్నం హాస్య ప్రియ కామెడీ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఇమంది ఈశ్వరరావు, నాగరాజు అల్లాడ, పి.ప్రవీణ్ కుమార్, సిహెచ్. నాగార్జున, రమ, సుజాత, సీత, హిమ గార్లచే హాస్యామృతం కామెడీ షో ప్రేక్షకులను కట్టిపడేసింది. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్‌కు ఆత్మీయ అతిథి కర్రి సన్యాసినాయుడు చేతుల మీదగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో దాడి వాసు, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేయాలని అనకాపల్లి జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక టీచర్స్ కాలనీలోని జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం చేసిందని, సుజల స్రవంతి, తోటపల్లి వంటి కీలకమైన ప్రాజెక్టులపై అశ్రద్ధ చేసిందని ఆరోపించారు. అనకాపల్లి ప్రాంతంలోని తగరంపూడి, చెర్లోపల వంటి 11 గ్రోయన్లు శిధిలావస్థకు చేరుకున్నా కనీసం మరమ్మతులు కూడా చేయలేదన్నారు. జనసేన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తి చేస్తామని చెప్పారు.

సిఎం సభ విజయవంతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి- అనకాపల్లి

అనకాపల్లి నియోజకవర్గం పిసినికాడలో ఈ నెల 7న జరుగు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభే ఎన్నికల శంఖారావ సభ కావాలని, దానిని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పిలుపునిచ్చారు. ఈ సభలో ముఖ్యమంత్రి చేయూత లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తారన్నారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి అమర్నాథ్‌తో పాటు వైసిపి నాయకులు సోమవారం పరిశీలించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులతో మంత్రి అమర్నాథ్ సమావేశమై సభ విజయవంతం చేయడానికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ దిలీప్ కుమార్, వైసిపి పట్టణ అధ్యక్షులు జానకిరామరాజు, ఎంపీపీ గొర్లి సూరిబాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, కసింకోట జెసిఎస్ ఇన్చార్జి కలగా గున్నయ నాయుడు, వైసిపి మండల అధ్యక్షులు పెద్ది శెట్టి గోవింద తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : అనకాపల్లి దరి పిసినికాడలో ఈనెల 7వ తేదీన జరుగు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీడీవో వెంకటాచార్య కోరారు. చేయూత సభను విజయవంతం చేయడానికి గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా సంఘ సిబ్బంది మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరుగు సమీక్ష సమావేశానికి హాజరుకావాలని కోరారు.

ఎంపీ సత్యవతికి సత్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి : గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేసినందుకుగాను అనకాపల్లి ఎంపీ డాక్టర్ బివి.సత్యవతిని సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బల్ల నాగభూషణం డాక్టర్ సత్యవతి ఎంపీ నిధులు రూ.85 లక్షలతో అన్ని మౌలిక సదుపాయాలతో ప్రభుత్వ గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథాలయ అధికారి కె.శ్రీనివాసరావు, అసోసియేషన్ నాయకులు పట్నాల కృషమోహన్, రొబ్బి మల్లేశ్వరరావు, బొడ్డు సోమరాజు, కొత్తూర్తి రామారావు, సుజాత పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తలే వెన్నెముక

ప్రజాశక్తి-అనకాపల్లి : పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని వైసిపి అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ అన్నారు. వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు పలకా రవి నివాసంలో భరత్‌కుమార్‌ను పార్టీ శ్రేణులు సోమవారం భారీ గజమాలతో ఘనంగా సత్కరించాయి. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గుడివాడ అమర్నాథ్‌లోని నాయకత్వ లక్షణాలన్నీ మళ్లీ మలసాల భరత్ కుమార్‌లో చూస్తున్నామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భరత్ కుమార్ విజయానికి తామంతా అలుపెరిగిన సైనికులా పనిచేస్తామని రవి వెల్లడించారు. భరత్ కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలు అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తానని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు, పార్టీ శ్రేణుల సమిష్టి శ్రమతోనే రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.

భరత్ కుమార్‌ను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

సాయిపవన్ కల్యాణ్‌కు నివాళులర్పిస్తూ ప్రదర్శన చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

సాయికి నివాళులర్పిస్తూ ఫొటోగ్రాఫర్ల ప్రదర్శన

ప్రజాశక్తి -పిఎం పాలెం : రావులపాలెంలో హత్యకు గురైన మధురవాడకు చెందిన ఫొటోగ్రాఫర్ సాయిపవన్ కల్యాణ్‌కు నివాళులర్పిస్తూ వైజాగ్ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్, మధురవాడ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన శాంతియుతంగా కేండిల్ ప్రదర్శన నిర్వహించారు. జివిఎంసి 6వ వార్డు పరిధి శిల్పారామం జాతర వద్ద సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 200 మంది ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైజాగ్ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మధు మాట్లాడుతూ, ఇలాంటి దుర్ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. ఫొటోగ్రాఫర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. హత్యకు గురైన సాయి పవన్ కల్యాణ్ కుటుంబానికి ప్రభుత్వం తగు న్యాయం చెయ్యాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. సంఘం మధురవాడ అధ్యక్షుడు నాగోతి నర్సినాయుడు మాట్లాడుతూ, కెమెరాల కోసం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం స్థానిక ఫొటో అండ్ వీడియో గ్రాఫర్లతో కలిసి ఐక్యపాలెంలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

బాలికలకు రక్షణ కరువు

ప్రజాశక్తి -ఆరిలోవ : లైంగిక దోపిడీని అందరూ వ్యతిరేకించాలని బాల వికాస ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశరావు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ లైంగిక దోపిడీ వ్యతిరేక పోరాట దినాన్ని పురస్కరించుకుని బాల వికాస ఫౌండేషన్ ఆధ్వర్యాన చినగదిలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో సోమవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నరవ ప్రకాశరావు మాట్లాడుతూ, లైంగిక వివక్షతతో కూడిన పేదరికం కారణంగా మహిళలు, బాలికలు రక్షణ లేకపోవడంతో వేధింపులకు గురవుతున్నారన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు. ఈ సమావేశంలో వసతి గృహం అధికారి ఎవి.సునీత, మహమ్మద్ హుస్సేన్, డాక్టర్ బబ్లీ పాల్గొన్నారు.

విమ్స్‌లో రేపు ప్లాస్టిక్ సర్జరీ వైద్యశిబిరం

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) లో బుధవారం ప్లాస్టిక్ సర్జరీ వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో గ్రహణం మొర్రి, డయాబెటిక్ ఫుట్, పురుషులలో రొమ్ము గ్రంధి పెరుగుదల, బోదకాలు, కీలాయిడ్ చికిత్సలు, కాలిన గాయాలు, విరిగిన చేతులు, కాళ్లు, వాస్కులర్ సమస్యలు తదితర రోగాలను నిర్ధారించే వైద్య పరీక్షలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతోపాటు మందులను కూడా అందజేయనున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్, కాస్మోటిక్ సర్జరీలకు సంబంధించిన చికిత్సలు ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓపి బ్లాక్ వద్ద ఈ వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ శిబిరానికి విచ్చేసిన రోగుల్లో అవసరమైన వారికి రూ.6000 విలువ చేసే వైద్య పరీక్షలను ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కలర్ డాప్లర్, ఎక్స్-రే రక్త పరీక్షలు ఉచితంగా చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి -తగరపువలస : ఐక్య పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని పలు రాజకీయ పార్టీల నాయకులు స్పష్టం చేశారు. 'స్థానిక సమస్యలు - నాయకత్వం' అంశంపై సోమవారం ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో చర్చా వేదికను నిర్వహించారు. ప్రజా సమస్యలను గుర్తించి అందుకు ప్రత్యామ్నాయ వేదిక పలు రూపాల్లో పోరాడి పరిష్కరించుకోవాలని సమావేశం నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లా వెంకటరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైసిపి, టిడిపి, బిజెపి, కాంగ్రెస్, సిపిఐ, జనసేన నాయకులు పల్లా సన్యాసిరావు, పిట్టా సురేష్, గంటా నూకరాజు, ఐదిగింటి నీలకంఠం, పూసర్ల రామారావు, గిడుతూరి శ్రీనివాసరావు, ఉప్పాడ అప్పారావు, గాదం మహేష్, కాసారి రాంబాబు, నక్కాన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ భద్రతా ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి- యంత్రాంగం

ఉక్కునగరం : విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో 53వ భద్రత వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉక్కు స్టీల్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ సిఎమ్‌డి అతుల్‌భట్, ప్రభుత్వ ఫ్యాక్టరీస్ డైరెక్టర్ డిసిఎస్ వర్మ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్మికులు, యంత్ర సామాగ్రి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ముందుగా భద్రత ప్రతిజ్ఞ చేయించారు. స్టీల్‌ప్లాంట్ సిఎమ్‌డి అతుల్ భట్ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకొని ఆరోగ్యం, భద్రతను కాపాడుకోవాలన్నారు. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం డేటా ఎనలిస్ట్ సహాయంతో కార్మికులకు శిక్షణ ఇచ్చేందుకు సాంకేతికతను ఉపయోగించుకోవడానికి డ్రోన్లను వినియోగించాలని భావిస్తోందని తెలిపారు. కార్మికుల భద్రత మొదటి ప్రాధాన్యతగా స్టీల్‌ప్లాంట్ పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ ఫ్యాక్టరీస్ డైరెక్టర్ డిసిఎస్.వర్మ మాట్లాడుతూ కార్మికుల భద్రతకు సాంకేతికత, సమాచారం అందించడం కీలకమని అన్నారు. జీవితంలో భద్రతను ప్రథమంగా ఎంచుకోవాలని తెలిపారు. పర్యావరణ, సామాజిక, పాలన జాతీయ భద్రత దినోత్సవ వేడుకల్లో భాగంగా సేఫ్టీ ఇంజినీరింగ్ విభాగం రోడ్డు భద్రత, పాఠశాల పిల్లలు, గృహిణులు, కాంట్రాక్ట్ కార్మికులు ఇతర ఉద్యోగులు సంబంధించిన భద్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భద్రతా ప్రమాణాలు హౌస్ కీపింగ్‌లో ప్రతిభ కనబరిచిన వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులకు డిసిఎస్ వర్మ, ఇతర ప్రముఖులు బహుమతులను అందజేశారు.

భద్రతా ప్రతిజ్ఞ చేయిస్తున్న స్టీల్‌ప్లాంట్ సిఎమ్‌డి అతుల్‌భట్

తగరపువలస : భీమిలి మండలం చిప్పాడ దివీస్ సంస్థలో భద్రతా మాసోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. రీజినల్ ఫైర్ ఆఫీసర్ డి.నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భద్రతా మాసోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పని ప్రదేశంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఉద్యోగులకు, కార్మికులకు సూచించారు. భద్రతా పరంగా అవగాహన పెంచుకోవాలని కోరారు. దివీస్ సంస్థ ఉపాధ్యక్షులు ఎల్.రమణ మాట్లాడుతూ, తమ సంస్థలో భద్రతా ప్రమాణాలు పూర్తి స్థాయిలో పాటిస్తున్నామని, వాటిపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. సంస్థ భద్రతా విభాగం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ, భద్రతా మాసోత్సవాలు సందర్భంగా పలు పోటీలు నిర్వహించి చివరి రోజున బహుమతులు అందజేస్తామని తెలిపారు. ముందుగా భద్రతా పరికరాల ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ మేనేజర్ కె.సుబ్బారావు, వైఎస్.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వామ్యం కావాలి

నిర్ణయాధికారం కావాలంటూ నినదిస్తున్న మహిళలు

ప్రజాశక్తి-పెందుర్తి: చట్టసభలలో మహిళలకు నిర్ణయాధికారం కావాలని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అత్తిలి విమల డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జివిఎంసి 97వ వార్డు పరిధి గిరిప్రసాద్‌నగర్‌లోని సిపిఐ కార్యాలయం వద్ద సోమవారం జెండాను ఆమె ఆవిష్కరించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని నిర్ణయాధికారం కావాలంటూ నినాదాలు చేశారు. అనంతరం విమల మాట్లాడుతూ, దేశంలో మతవాదం, మనువాదం, సనాతన ధర్మాలు పేరిట మహిళలను నిరంకుశంగా వేధిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. స్వాతంత్రం వచ్చి 76 ఏళ్లు గడిచినప్పటికీ మహిళలను వంటింటికే పరిమితం చేశారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో దశలవారీగా మద్యాన్ని నియంత్రిస్తానన్న జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత తన సొంత బ్రాండ్లను విచ్చలవిడిగా వినియోగంలోకి తెచ్చారని విమర్శించారు. 2024 ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మద్య నిషేధాన్ని మ్యానిఫెస్టోలో తప్పనిసరిగా పొందుపరచాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వం చట్టం చేసినప్పటికీ దాన్ని అమలు చేయకుండా మోడీ ప్రభుత్వం రాజకీయం చేస్తోందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 2024 ఎన్నికల్లోనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని విమల డిమాండ్ చేశారు.

పౌరుల మానసిక ఆరోగ్యమే దేశ సౌభాగ్యం

ప్రజాశక్తి -ములగాడ : పౌరులు మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధిని సాధిస్తుందని ఆదిత్య బిర్లా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ రాష్ట్ర సైకాలజిస్ట్ మంత్రి సాయివంశీ పేర్కొన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యాన మానసిక ఆరోగ్యంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మన ఆలోచనలు, భావాలు, ప్రవర్తన, భావోద్రేకాలు మానసిక ఆరోగ్యం కిందకు వస్తాయన్నారు. మన మానసిక బలాన్ని మనం తెలుసుకోగలిగినప్పుడు, అత్యున్నత స్థాయిలో పని చేయగలిగినప్పుడు, ఇతరులతో సఖ్యతగా ఉండగలిగినప్పుడు మానసిక ఆరోగ్యం బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. విద్యార్థి దశలో మానసిక ఆరోగ్యం ఎంతో అవసరం అన్నారు. దీనివల్ల ఒత్తిడి, ఆత్మహత్యల నుంచి యువత బయటపడగలదని చెప్పారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి అధ్యక్షతన సాగిన సదస్సులో సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయాదేవి ఒత్తిడిని తట్టుకునే వివిధ మార్గాలను వివరించారు. అనంతరం సాయివంశీని ఘనంగా సత్కరించారు. సదస్సులో జాతీయ సేవా పథకం కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు. అందరినీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అభినందించారు.

అదనపు తరగతి గదులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ములగాడ : కోరమాండల్ సౌజన్యంతో జివిఎంసి 58వ వార్డు పరిధి పిలకవానిపాలెంలో రూ.10 లక్షలతో నిర్మించతలపెట్టిన వాటర్ ప్లాంట్, శ్రీహరిపురంలో రూ.22 లక్షలతో నిర్మించనున్న జివిఎంసి హైస్కూల్ అదనపు తరగతి గదులు నిర్మాణానికి పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సోమవారం శంకుస్థాపన చేశారు. వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య, వార్డు అధ్యక్షులు దాట్ల శ్రీనివాసరాజు ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ, కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. మిగిలి ఉన్న పనులను కూడా త్వరలోనే పూర్తిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, పార్టీ వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 85వ వార్డు పరిధి కొండయ్యవలసలోని శ్రీవిజ్ఞాన్ బ్రిలియంట్ హైస్కూల్లో అగనంపూడి లయన్స్ క్లబ్, ప్రథమ క్లినిక్ ఆధ్వర్యాన విజన్ కేర్ సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అగనంపూడిలోని విజన్ కేర్ నిర్వాహకులు కె.శివకుమార్ మాట్లాడుతూ, విజ్ఞాన్ బ్రిలియంట్ పాఠశాలలో 350 మందికి కంటి పరీక్షలు చేసినట్లు తెలిపారు. 43 మంది విద్యార్థులకు దృష్టిలోపాలను గుర్తించినట్లు చెప్పారు. దృష్టి లోపాలు గల పిల్లలకు ఉచితంగా తమ క్లినిక్‌లో సంపూర్ణ కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కెవి.సత్యనారాయణ మాట్లాడుతూ, పిల్లలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎం.జగదీష్, ప్రతినిధులు గుదే సుశీల గజేంద్ర, కడిమి హనుమంతరావు, ప్రథమ క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ కెజె.నాయుడు పాల్గొన్నారు.

న్యాయం చెయ్యాలి : దమ్ము శ్రీనివాసరావు

ప్రజాశక్తి-వేపగుంట : విధులకు హాజరవుతున్న సమయంలో హత్యాయత్నం జరిగి కొన ఊపిరితో భయటపడి ఒక కన్ను శాశ్వతంగా కోల్పోయిన తనకు జివిఎంసి న్యాయం చెయ్యాలని పారిశుధ్య కార్మికుడు దమ్ము శ్రీనివాసరావు కోరారు. స్థానిక విలేకర్లకు ఆయన తన బాధను వివరించారు. తోటి సిబ్బంది అవినీతి, అక్రమాలకు అడ్డువస్తున్నానని తనపై మూడేళ్ల క్రితం హత్యాయత్నం చేశారని వివరించారు. అప్పుడు చేసుకొని అప్పట్లో వైద్య ఖర్చులు భరించానని తెలిపారు. దీనిపై స్పందనలో ఎన్నోమార్లు దరఖాస్తు చేసుకున్నా స్పందన లేదని వివరించారు. హత్యప్రయత్నం చేయించిన పిహెచ్ మేస్త్రి సస్పెన్షన్‌లో ఉంటే సదరు ముద్దాయికి కొద్దిరోజులు క్రితం ఆగమేఘాలమీద నోట్ ఫైల్ తయారుచేసి తిరిగి అతన్ని ఆ పోస్టులో నియమించారని, సస్పెండ్ కాలంలో రావలసిన బకాయిలు ఇప్పిస్తూ అధికారులు అండదండలు అందిస్తున్నారని ఆవేదనవ్యక్తంచేశారు. న్యాయం కోసం మూడేళ్లుగా తిరుగుతున్నా తనకు మాత్రం న్యాయం జరగడంలేదని వాపోయారు. దీరినూ సమగ్ర దర్యాప్తు జరిపి తనకు న్యాయం చెయ్యాలని కోరారు.

ఉక్కు కార్మికులకు వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-ఉక్కునగరం: విశాఖ ఉక్కు కార్మికులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఐఎన్‌టియుసి అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ పే-సెక్షన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో రూ.2100కోట్లు అమ్మకాలు జరిగినా ఉక్కు కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. కేవలం కక్షసాధింపు చర్యలలో భాగంగానే వేతనాలు చెల్లింపులో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. కర్మాగారం గతంలో బిఐఎఫ్ఆర్‌కు వెళ్లినపుడు కూడా సకాలంలో జీతాలు చెల్లించేవారని, ఇప్పుడు ఫిబ్రవరిలో రూ.2వేల కోట్లకు పైగా అమ్మకాలు చేసినా జీతాలు చెల్లించకపోవడం దుర్మార్గమని అన్నారు. యాజమాన్యం వెంటనే చెల్లించకుంటే తీవ్రపరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. కార్మికులను మానసికంగా దెబ్బతీసి, ఆర్థికంగా ఇబ్బంది పెట్టాలనే యాజమాన్యం, కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నాయని ఆరోపించారు. యాజమాన్యం ఇటువంటి చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు.

విశాఖలో కాంగ్రెస్ బహిరంగసభ

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖలో రైల్వే గ్రౌండ్‌లో ఈ నెల 11 12 13 తేదీల్లో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి రాకేష్‌రెడ్డి తెలిపారు. దొండపర్తిలోని శంఖ గ్రాండ్ హోటల్లో ఉత్తరాంధ్ర ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ సభకు ఎపిసిసి అధ్యక్షులు షర్మిల, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ సభను విజయవంతంచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు గుంప గోవిందరాజు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న అనిత

సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేట సర్పంచ్ పిక్కి అప్పలనరస తనయుడు కామేశ్వరరావు అనారోగ్యంతో ఈనెల 2న మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత సోమవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ నాయకులు బుజ్జి, గంగరాజు పాల్గొన్నారు.

కారిడార్ నిర్వాసితుల ర్యాలీ, ధర్నా

భూ సేకరణ చట్టం ప్రకారం.. పరిహారం చెల్లించాలని

తహశీల్దార్‌కు వినతి

ప్రజాశక్తి-నక్కపల్లి: వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు సేకరించిన భూములకు సంబంధించి 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం, ప్యాకేజీ చెల్లించాలని నిర్వాసితులు, నాయకులు డిమాండ్ చేశారు. కారిడార్ నిర్వాసితులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఉపమాక నుండి నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వరకు సోమవారం ర్యాలీ చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి తహశీల్దార్ శ్రీ కాంత్‌కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహా సంకల్పం పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన వెంటనే వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం అమలు చేసి, పూర్తి స్థాయిలో పరిహారం, ప్యాకేజీ చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మండలంలో రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ,వేంపాడు, డి ఎల్ పురం రెవిన్యూ గ్రామాల్లో ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు 5,500 ఎకరాలు భూములు సేకరించడం జరిగిందన్నారు. ఈ భూసేకరణ సందర్భంగా జరిగిన గ్రామ సభలలో ఆనాటి జిల్లా కలెక్టర్, ఏపీఐఐసీ అధికారులు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ, పరిహారం చెల్లిస్తామని హామీలు ఇచ్చారని తెలిపారు. నేటికీ భూములు కోల్పోయిన రైతులను, నిర్వాసితులను పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి 15 లక్షల ప్యాకేజీ, ఇల్లులు కోల్పోతున్న కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి 25 లక్షలు, జిరాయితీ భూములతో సమానంగా డిఫారం, సాగు భూములకు 18 లక్షల రూపాయలు నష్టపరహారం చెల్లించాలని కోరారు. దళితుల గుల్లబట్టీలు, డి ఫారం భూములకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఆర్ కార్డులు ఇవ్వాలన్నారు. పర్యావరణానికి నష్టం కలిగించే బల్క్ డ్రగ్స్, ఫార్మా, రసాయన కంపెనీలు నెలకొల్పవద్దని తెలిపారు. మత్స్యకారులు జీవనోపాధి పొందడానికి ఫిషింగ్ జెట్టి నిర్మించాలని కోరారు. పూర్తిస్థాయిలో ప్యాకేజీ, పునరావాసం కల్పించే వరకు భూములలో ఎటువంటి పనులు చేపట్టవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, బుచ్చిరాజు పేట గ్రామ సర్పంచ్ కాళ్ళ శ్రీనివాసరావు, అమలాపురం గ్రామ ఉప సర్పంచ్ గంటా నర్సింగరావు, డిఎల్ పురం మాజీ ఎంపీటీసీ గింజాల వెంకటరమణ,చందనాడ గ్రామ మాజీ సర్పంచ్ మేడిశెట్టి చంద్రరావు చంద్రరావు, నాయకులు, నిర్వాసితులు ఎం.బాబ్జీ, ఆర్.గోవిందరావు, వి.శివ, ఎస్.చంటమ్మ,కె.వరలక్ష్మి పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు , నిర్వాసితులు

పండగ పేరుతో పింఛన్ సొమ్ము వసూలు

వాలంటీర్లపై వృద్ధుల ఫిర్యాదు

ప్రజాశక్తి-రోలుగుంట: మండలంలోని కుసర్లపూడి గ్రామంలో పెద్దింటమ్మ మహోత్సవంనకు గ్రామంలోని పెన్షన్‌దారుల వద్ద నుంచి 1500 ముక్కుపిండి వసూలు చేస్తున్నారని వృద్ధులు సోమవారం తహశీల్దార్ రవికిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెద్దింటమ్మ మహోత్సవానికి పింఛన్ సొమ్ము 3వేలకు గాను గ్రామంలోని వలంటీర్లు ఫింగర్ ప్రింట్ వేయించుకొని 1500 మాత్రమే ఇచ్చారన్నారు. అదేమిటని అడిగితే గ్రామ కమిటీ సభ్యులు వసూలు చేయాలని చెప్పారని చెప్పారు. అలా 1500 ఇవ్వకపోతే పెన్షన్ రద్దు చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ విచారణ చేసి న్యాయం చేస్తామన్నారు.



తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న వృద్ధులు

రోడ్డుపై కురుస్తున్న మంచు

వేసవిలో పొగ మంచు!

-పూతదెబ్బతినడంతో రైతుల ఆందోళన

ప్రజాశక్తి-కోటవురట్ల: వేసవి సమీపించినా మండలం లోని పలు గ్రామాల్లో సోమవారం దట్టంగా పొగ మంచు కురిసింది. శీతాకాలాన్ని తలపించే విధంగా మంచు కురవడంతో వాహనదారులు, రైతులు అవస్థలు పడ్డారు.మంచు కారణంగా పూత దెబ్బతింటుందేమోనని జీడి మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పూత కాపు దశలో ఉండటంతో కురుస్తున్న మంచుతో తోటలు దెబ్బ తినే ప్రమాదం ఉందని పూత మాడిపోయే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. మండల వ్యాప్తంగా మెట్ట ప్రాంత రైతులు జీడి, మామిడి తోటలపై ఆధారపడి ఎక్కువమంది జీవిస్తున్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రంలో తనిఖీలు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని కృష్ణదేవిపేట జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని డీఎస్పీ మోహన్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఎంత మంది పరీక్షలు రాస్తున్నారనే వివరాలను సేకరించారు. పరీక్షలు ప్రశాంతంగా పకడ్బందీ నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట ఎస్సై ఉపేంద్ర పాల్గొన్నారు.

కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-గొలుగొండ: యువత సారా, గంజాయి వంటి ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గొలుగొండ ఎస్సై కృష్ణారావు సూచించారు. సోమవారం గొలుగొండ ఎస్సీ కాలనీ ప్రజలతో సమావేశమయ్యారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రశాంత వాతావరణం ఉండేవిధంగా గ్రామస్తులు సహకరించాలని సూచించారు. సారా అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కసిపల్లి అప్పారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సై కృష్ణారావు

IN THE HONOURABLE COURT OF THE II SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.P.No.19/2024

Between
Jagannadha Chaini, S/o. Chandu Lal Chaini, Hindu, aged 56 years, residing at D.No 37-10-189, Ayyappa Nagar, Murali Nagar East, Near Masjid Road, Industrial Estate Post, Visakhapatnam-7 ... Petitioner

And:
1.Boddeda Chaitanya, father's name not known to the petitoner, Hindu, aged about years, business, residing at Flat No 303, Navya Apartments, Near KIMS Hospital, Sheela Nagar, Visakhapatnam-530 012
2.Mutyala Ganesh Kumar, S/o Sesha Giri Rao, Hindu, aged about 40 years, business, residing D.No 6-32, Nerellavalasa Village, INS Kalinga, NA D Gate, Nidigattu Post, Bheemunipatnam, Visakhapatnam- 531163.
3.Simhadri Paper Products, represented by its Authorized Signatory, having its Unit at Sy No 181, Ravada Village, Paravada Mandal, Anakapalle District.
4.Sri Mahalaxmi Paper Industries, represented by its Authorized Signatory, having its unit at 263-1, Kotaripuram Road, Boddam, Rajam, Srikakulam District-532127.
5. Small Industries Development Bank of India, represented by its Branch Manager, D.No 42-1-45/1/1, Jeevan Samrudhi, 3rd floor, New Investment Building, LIC Annex Building, Thikkana Road, Alllipuram, Visakhapatnam-530 004.
6.Kinara Capital Private Limited, formerly known as M/s Visage Holdings & Finance (P) Ltd., represented by its Senior Manager, having its office at No 353, 7th Main, HAL IInd stage, Indira Nagar, Bangalore- 560 038
7. HDFC Bank Ltd., represented by its Branch Manager, Potluri Castle, 1st floor, above Raymond Showroom, D.No 48-14-9, Dwaraka Nagar Main Road, Visakhapatnam-530 016 **...Respondents**

GENERAL NOTICE

పై నెంబరు IPలో ప్రతివాదులు అయిన మీ పై పిటిషనరు తనను ఇన్‌సాల్వ్‌మెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై నెంబరు గల IPని దాఖలు చేయగా సదరు పిటిషనరుపై ఎవరికైన అభ్యంతరములు వుండే తెలుపుకొనివలసనదిగా శ్రీకోర్టు వారు **తేది:26-03-2024కి** వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున **ఉదయం 10-30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరయి మీకు ఎటువంటి ఆక్షేపణలు వున్నను స్వయముగా గాని వకీలు గారి ద్వారా కాని హాజరై ఆక్షేపణలను తెలుపవలసినదిగా కోరడమైనది లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా తేది: 26-03-2024

KAMSU PRABHAKAR
Advocate, Kanchrapalem,
Visakhapatnam -8, Cell : 9848338408

IN THE HONOURABLE COURT OF THE 1ST ADDL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM

Between:
LA. No. 102/2023 in O.S.No.152/2023
Smt. Polarnarasetty (Dadi) Padma ....Plaintiff/ Petitioner
And Sri Tanakala Chalapathi Rao and others ... Defendants/Respondents

To
D5/R5 Sri Namburi Srinivasa Rao S/o. late Baburao aged about 60 years, Residing at Adarshnagar, D.No:3-4/1, Gopalapatnam, Visakhapatnam.
(D6/R6) Sri Doddi Surya Rao Aged about 70 years, D.No:32-7-6/1, Ganapathinagar, Simhachalam, Visakhapatnam

SUMMONS TO THE 5th /6th DEFENDANT/ 5th/6th RESPONDENT BY WAY OF PUBLICATION

It is hereby informed that the above named Plaintiff Petitioner filed the suit and also the above numbered IA seeking interim relief in the honourable court for Specific Performance among other reliefs and that the honourable court ordered summons in the suit and notice in the IA to you but you have been avoiding to receive the same. Therefore by the order of the honourable court, the summons as well as the Notice in the suit and the I.A. are being issued to you by way of publication calling upon you appear before the honourable court on **03.04.2024 at 10.30 A.M.** either in person or through an Advocate to answer the claim of the Plaintiff / Petitioner in both the suit and the IA as otherwise the matter would be decided in your absence, on merits.

(BY ORDER OF THE HONOURABLE COURT)
T.V.V. SATYANARAYANA, ADVOCATE FOR THE PLAINTIFF /PETITIONER
Bheemunipatnam, **Cell: 9848079684**
Date: 04.03.2024

మహారాజశ్రీ యలమంచిలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No. 67/2014 E.P.No. 23/2021

DHR (వాది): రాపేటి శ్రీనివాసరావు
JDR (ప్రతివాది): కాళ్ళ సత్యనారాయణ
టు:
రెస్పాండెంట్:
శ్రీ కాళ్ళ సత్యనారాయణ, తండ్రి నారాయణ రాంనగర్, డో.నెం. 20-25, యలమంచిలి, యలమంచిలి మండలం, అనకాపల్లి జిల్లా.

ఈ నెంబరులో ప్రిలిమినరీ డిక్రీ ప్రకారం DHR కు JDR వల్ల రావలసిన పైకం రాబట్టు కొనుటకు మీ తాలూకు ప్రిలిమినరీ డిక్రీ షెడ్యూలు దాఖల స్థిరాస్తిని వేలంకు ఉత్తర్వులు ఇప్పించమనిన్నీ, ఆ తరువాత సదరాస్తికి వేలం షరతులు నిర్ణయించమనిన్నీ శ్రీ కోర్టు వారిని కోరగా CPC ఆర్డర్ 21 రూల్ 64 మరియు రూల్ 66 ప్రకారం మీకు నోటీసు నిమిత్తం **తేది: 22-3-2024కి** వాయిదా వేయించిరి. గాన ఆ దినం మీరు **ఉదయం 10-30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల అభ్యంతరములు తెలియజేయవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

డబ్బీరు ఉమాశంకర్
డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్, యలమంచిలి
యలమంచిలి
తే:4-3-23

IN THE HON'BLE COURT OF CIVIL JUDGE (SENIOR DIVISION) YELLAMANCHILI
O.S. 98/2018

Between:
Panchadarla Peda Ammalu ... Plaintiff
And:
Choppa Ramana and 7 others ... Defendants
Defendant No.6:
Prasadu Gopi,
S/o Ramaswamy
D.No.3-8-11/1,
Police Quarters,
Anakapalli.

That the 6th defendant in the above matter i.e., you avoiding service of summons through court and Registered Post, some how or other hence this public notice. Therefore take notice that you should appear in person or through Advocate on **06-03-2024 at 10.30 A.M** before the Hon'ble Civil judge(Senior Division) at Yellamanchili, failing which an order will be passed against you and setting you ex-parte.

S.APPALA NAIDU
Advocate for D.Hr
Yellamanchili
Yellamanchili
Date: 04-03-2024

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విశాఖపట్నం బ్రాంచి ఆఫీసులు -
NAD కొత్తరోడ్, Opp.భాష్యం స్కూల్ రోడ్డు, గోపాలపట్నం.
-లలిత ప్లాజా, ఫస్ట్‌ఫ్లోర్, బోయ్‌లండన్ షాప్ వెనుక, ద్వారకానగర్.
- బిసి కాలనీ, బాలాజీనగర్, దుర్గమ్మ గుడిదగ్గర, అరిలోవ.
- హెరిటేజ్ సూపర్‌మార్కెట్ ఎదురు, అనకాపల్లి రోడ్డు, నర్సీపట్నం
-1st ఫ్లోర్, సీతారామనగర్, బిసి రోడ్, న్యూగాజువాక.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-03-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 3,026.0 గ్రాముల వస్తువులు కుదువపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
VIZAG AREA CELL NO- 80088 12798

విభిన్న ప్రతిభావంతులకు పరీక్షా సామగ్రి వితరణ

ప్రజాశక్తి - రావికమతం: ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా సోమవారం రావికమతం భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి చదువుతున్న విభిన్న ప్రతిభావంత విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన కిట్లులను అందజేశారు. ఈ సందర్భంగా మేడివాడ జడ్పీ హైస్కూలు ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ, చోడవరం కు చెందిన శ్రీ వెంకటలక్ష్మి ఫ్యాన్సీ అండ్ జనరల్ స్టోర్ వ్యాపారి ఉప్పల సతీష్ ఆర్థిక సహాయంతో 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విభిన్న ప్రతిభావంత విద్యార్థులకు పరీక్షా సామగ్రిని (అట్టలు,పెన్నులు, పెన్సిల్స్)తో పాటు సీలింగ్ ఫ్యాన్, గడియారంను వితరణగా అందజేశారన్నారు మేడివాడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామారావు, గణిత ఉపాధ్యాయులు అప్పలనాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత ఉప్పల హర్ష మాట్లాడుతూ, దివ్యాంగులకు అన్ని విధాలుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడు, సరోజినీ పాల్గొన్నారు.

సామగ్రిని ఇస్తున్న దాత, ఉపాధ్యాయులు

కార్యకర్తలు కష్టించి పనిచేయాలి : పెట్ల

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో వైసిపి ఘన విజయం సాధిస్తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ జోస్యం చెప్పారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బూత్ కన్వీనర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుమారు 30 వేల మెజార్టీతో విజయం సాధిస్తామన్నారు. తెలుగుదేశం, జనసేన ఉమ్మడిగా పోటీ చేసినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 50 శాతం ఓట్లు సాధిస్తామని చెప్పారు. వచ్చే రెండు నెలలు చాలా కీలకమైన రోజులని, పార్టీ నాయకులు, బూత్ కన్వీనర్లు పార్టీ విజయమే లక్ష్యంగా కష్టించి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: నాతవరం మండలం వల్లంపేట గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 180లో 32 సెంట్లు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని, దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు కోరారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఆర్డీవో జయరామ్‌కు వినతిపత్రం అందజేశారు. సదరు భూమిని గ్రామస్తులు కొందరు ఆక్రమించుకున్నారన్నారు. తక్షణమే దీనిపై విచారణ చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు బొట్టా బిరంజీ పాల్గొన్నారు.

భూహక్కు పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-నక్కపల్లి: నక్కపల్లిలో తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో సోమవారం ఎమ్మెల్యే గొల్ల బాబురావు, నియోజకవర్గ సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు చేతుల మీదుగా జగనన్న గృహ లబ్ధిదారులకు భూ హక్కు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు సొంతింటి కల నెరవేర్చారన్నారు.నవరత్నాల పథకాలు అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిఎంఈ చైర్మన్ డివి సూర్యనారాయణరాజు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, జెడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, తహశీల్దార్ శ్రీకాంత్, వైస్ ఎంపీపీలు నానాజీ, ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఐదేళ్లలో రాష్ట్రం అప్పులపాలు :టిడిపి

ప్రజాశక్తి -చీడికాడ: ఐదేళ్లలో పాలనలో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అప్పులపాలు చేశారని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు విమర్శించారు. మండలంలోని తురువోలు గ్రామంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పివిసి కుమార్, మాజీ ఎమ్మెల్యే రామానాయుడులు మాట్లాడుతూ, సచివాలయ భవనాన్ని సైతం 373 కోట్లకు తాకట్టు పెట్టారని విమర్శించారు. అప్పు చేసిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని నడపలేరని తెలిపారు.అధికారంలోకి వస్తే సామాన్య ప్రజల మనుగడకు సిక్స్ పథకాలను తెలుగుదేశం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు. .

బాధితుడికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి -రావికమతం: మండలంలోని తట్టబంద పంచాయితీ శివారు బూరుగుపాలెం గ్రామంలో ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నమ్మి అప్పలనాయుడు కు చెందిన పూరిల్లు దగ్ధమైన విషయాన్ని తెలుసుకున్న చోడవరం మాజీ శాసనసభ్యులు పివిఎస్ఎన్ రాజు సర్పంచి గోకివాడ రమణతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధితుడికి రూ. 5000ల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

స్పందనకు అర్జీలు

ప్రజాశక్తి-వేపగుంట, భీమునిపట్నం : జివిఎంసి జోన్-8 పరిధిలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 5 అర్జీలు వచ్చినట్లు జోనల్ కమిషనర్ కె.హేమావతి తెలిపారు. ఇంజినీరింగ్, పబ్లిక్ హెల్త్ విభాగాలకు సంబంధించి రెండు, నీటి సరఫరా విభాగానికి సంబంధించి ఒకటి వినతులు అందాయని చెప్పారు. వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మికి 4 అర్జీలు అందాయి. ఇందులో పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి 3, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఒక అర్జీ ఉన్నట్లు జోనల్ కమిషనర్ తెలిపారు. వీటిని తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత విభాగాల అధికారులకు పంపించినట్లు ఆమె చెప్పారు.

ప్రమాద రహిత సంస్థకు కృషి

ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృథ్వీతేజ్

లైన్‌మ్యాన్ దివస్‌లో మాట్లాడుతున్న ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృథ్వీతేజ్

ప్రజాశక్తి- సీతమ్మధార: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఇపిడిసిఎల్)కు విద్యుత్ ప్రమాదరహిత సంస్థగా గుర్తింపు తీసుకురావాలని సంస్థ సిబ్బందికి ఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృథ్వీతేజ్ ఇమ్మడి పిలుపునిచ్చారు. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ నేతృత్వంలో టాటా పవర్ ఢిల్లీ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్ (టాటా పవర్ డిడిఎల్) వారు ఢిల్లీలో 'సేవ, సురక్ష, స్వాభిమాన్' పేరుతో లైన్‌మెన్ల నిస్వార్థ సేవను గుర్తించి దేశవ్యాప్తంగా 'లైన్‌మ్యాన్ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విశాఖపట్నం సర్కిల్ కార్యాలయం నుంచి సిఎమ్‌డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని లైన్‌మ్యాన్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఢిల్లీలో జరిగిన లైన్‌మ్యాన్ దివస్ కార్యక్రమంలో ఏపీఇపిడిసిఎల్ నుంచి ఉత్తమ లైన్‌మ్యాన్‌గా అవార్డు తీసుకున్న బుట్టాయగూడెం లైన్‌మ్యాన్ చొడ్డెం రాధాకృష్ణ, ఆమదాలవలస లైన్మ్మ్యాన్ మీసాల రామస్వామి, సంపత్ నగరం లైన్‌మ్యాన్ టేకి కొండాచారికి శుభాకాంక్షలు తెలిపారు. లైన్‌మ్యాన్‌లు ఉద్యోగంలో నిత్యం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ఉంటారని, ఎండ, వాన, రాత్రి, పగలు అనే తేడా లేకుండా పని చేస్తుంటారని, తుపాన్లు, వరదల కారణంగా విద్యుత్ వ్యవస్థ అతలాకుతలమైన సందర్భాల్లో సైతం పునరుద్ధరణ పనుల్లో పాల్గొంటారని ప్రశంసించారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా లైన్‌మేన్ల పనిని అన్ని భద్రతా ప్రమాణాలతో అనుసరించేందుకు సహకరిస్తున్నామన్నారు. సేఫ్టీ పద్ధతులను పాటించక పోవడం, తొందరగా పని పూర్తిచేయాలనే ఉద్దేశంతోను ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని తగ్గించేందుకు ఓ అండ్ ఎం స్టాఫ్ నుంచి అవసరమైన సూచనలు, సలహాలను తీసుకొనేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. విశాఖపట్నం సర్కిల్ పరిధిలోని వినియోగదారులకు విశిష్ట సేవలందించడంలో విశేష ప్రతిభ కనబరచిన 17 మందికి ఉత్తమ లైన్‌మ్యాన్ అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ సి.శ్రీనివాసమూర్తి, ఎస్ఇఎల్ మహేంద్రనాథ్ పాల్గొన్నారు.

ఓటర్ల ప్రలోభాలకే ఉచిత పథకాలు

బిఎస్‌పి ఎపి కో-ఆర్డినేటర్ పూర్ణచంద్రరావు

బీసీ ఆత్మీయ సభలో మాట్లాడుతున్న పూర్ణచంద్రరావు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఓటర్లను బుట్టలో వేసుకునేందుకే రాజకీయ పార్టీలు ఉచిత పథకాలు ప్రకటిస్తున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఏపీ కో-ఆర్డినేటర్, రిటైర్డ్ డీజీపీ జె.పూర్ణచంద్రరావు పేర్కొన్నారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి ఆధ్వర్యాన సోమవారం పౌర గ్రంథాలయంలో బీసీ ఆత్మీయ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, ఏపీలో కేవలం రెండు కులాల మధ్యే రాజకీయం, ఆధిపత్యపోరు నడుస్తోందన్నారు. ఆ రెండు కులాలకు సంబంధం లేని వారితో పాటు మిగతా బహుజనులంతా సమిధలైపోతున్నారని పేర్కొన్నారు. కోట్లు ఇచ్చి ఓట్లు అడుగుతున్నారని, ధనవంతులే నేతలవుతున్నారని చెప్పారు. ఓట్లకు నోట్లెందుకని ప్రశ్నించారు. బహిరంగ సభల ద్వారా ఒకరినొకరు తిట్టుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏపీలో అరాచక పాలన కొనసాగుతోందన్నారు. ప్రజాస్వామ్యమంటే ఇక్కడ ఫర్ ది కేస్ట్, బై ది కేస్ట్, ఆఫ్ ది కేస్ట్ అవుతోందని ఎద్దేవాచేశారు. ప్రజాస్వామ్యం కులస్వామ్యంగా మారిందన్నారు. ప్రభుత్వ అధికారిగా పనిచేసిన అనుభవంతో కొంతైనా ప్రజలకు సేవ చేద్దామనే బీఎస్పీలో చేరానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో అన్ని చోట్లా బీఎస్పీ పోటీ చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు, బీసీ నేత కదిరి రాము తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఫైలింగ్‌పై గీతం వర్క్‌షాప్

ప్రజాశక్తి -మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యాన సోమవారంకోర్టు ఫైలింగ్‌పై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రముఖ న్యాయవాది నమ్మి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులకు క్లినికల్ లీగల్ ఎడ్యుకేషన్ ప్రాక్టికల్ శిక్షణ అవసరమని, తద్వారా వృత్తిలో రాణించవచ్చని చెప్పారు. గీతం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు మాట్లాడుతూ, న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులు నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు లీగల్ డాక్యుమెంట్‌లను అధ్యయనం చేయాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ డాక్టర్ ఆర్.అనితారావు మాట్లాడుతూ, శిక్షణలో భాగంగా విద్యార్థులకు ప్రముఖ న్యాయవాదులతో నైపుణ్యశిక్షణతో పాటు వివిధ న్యాయ పరమైన డాక్యుమెంట్లను అర్థం చేసుకుని వాటిని కోర్టు కేసుల సందర్భంలో న్యాయస్థానంలో సమర్పించే పద్ధతులు, న్యాయ సంబంధ దరఖాస్తులపై అవగాహన కల్పించడం జరుగిందన్నారు. ఈ సందర్భంగా న్యాయ విద్యార్థులకు త్వరలో జరగనున్న ఆలిండియా బార్ ఎగ్జామినేషన్ (ఎఐబిఇ) పరీక్షలకు ఎలా సిద్ధం అవ్వాలి అనే అంశంపై న్యాయ నిపుణులు సలహాలు, సూచనలు అందించారు.

పరీక్షా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ టెన్త్ విద్యార్థినులకు వైసిపి మహిళా విభాగం జిల్లా కార్యదర్శి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ సొంత నిధులతో సమకూర్చిన పరీక్షా సామగ్రిని సోమవారం పంపిణీ చేశారు. అట్ట, పెన్ను తదితర సామగ్రిని విద్యార్థినులకు అందించి టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. హెచ్ఎం రోజామణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఎయులో ఆస్ట్రేలియా కార్నర్ ఏర్పాటుపై చర్చ

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని వెస్ట్రన్ ఆస్ట్రేలియా గ్లోబల్ ఎంగేజ్‌మెంట్ మేనేజర్ బ్రోడెరిక్ మోన్‌క్రిఫ్ సందర్శించారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం పూర్వ డీన్ ఆచార్య ఇఎన్.ధనుంజయరావులతో సమావేశమయ్యారు.

నేరాలు ఘోరాలు

యూకలిప్టస్ తోట దగ్ధం

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని వారాడ శివారు చిరికివానిపాలెం గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఐదు ఎకరాల యూకిలిప్టస్ తోట దగ్ధమైంది. బాధితులు వేచలపు సింహాద్రప్పడు, చిరికి సన్యాసినాయుడు తెలిపిన వివరాలు ప్రకారం.... గ్రామంలో ఉన్న యూకలిప్టస్ తోటలో సోమవారం మధ్యాహ్నం సమయంలో మంటలు వచ్చాయి. అది గమనించిన కొంతమంది తమకు తెలిపచ్చగా వెంటనే సంఘటన స్థలానికి వెళ్లినప్పటికీ అప్పటికే చాలా మేరకు తోట అగ్నికి ఆహుతైంది. వెంటనే చోడవరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలను పూర్తిగా అదుపు చేశారు. కోతకు వచ్చిన తోట అగ్నికి ఆహుతి కావడంతో అపారమైన నష్టం వాటిలిందని వారు వాపోయారు.

టిప్పర్ లారీ ఢీకొని మహిళ దుర్మరణం

ప్రజాశక్తి-రాంబిల్లి : మండలంలోని మామిడివాడ కొత్తూరు జంక్షన్ సమీపంలో సోమవారం ఉదయం సుమారు 8.30 గంటల సమయంలో ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ లారీ ఢీకొని ఓ మహిళ దుర్మరణం చెందింది. పోలీసుల కథనం ప్రకారం... అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన కర్రి వెంకటలక్ష్మి (32), ఆమె భర్త శివ మామిడివాడ సమీపంలో కౌలుకు తీసుకున్న పొలానికి టివిఎస్ ఎక్సల్ బండిపై వస్తుండగా, మామిడివాడ, కొత్తూరు జంక్షన్ సమీపానికి వచ్చే సరికి వెంకటాపురం నుంచి ఎలమంచిలి వైపు వెళుతున్న టిప్పర్ లారీ వెనుక నుంచి వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె భర్త శివకు స్వల్పగాయాలయ్యాయి. సమాచారం అందుకు బంధువులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న రాంబిల్లి సీఐ లక్ష్మణరావు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళన విరమించారు. అనంతరం వెంకటలక్ష్మి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎలమంచిలి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. భర్త శివ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు రాంబిల్లి ఏఎస్ఐ అచ్చన్న దొర తెలిపారు.

ప్రదర్శనలో ఉంచిన విద్యార్థుల నమూనాలు

అబ్బురపరిచిన సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక సన్ స్కూల్‌లో సోమవారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతగానో అబ్బుర పరిచింది. ప్రదర్శించిన పలు నమూనాలు విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న సృజనాత్మకతను వెలికితీశాయి. ప్రదర్శించిన డిజిటల్ కమ్యూనిటీ, లీకేజీ ఆఫ్ ప్లాస్టిక్స్, హైడ్రో పోనిక్ ఇరిగేషన్, వెర్టికల్ గార్డెనింగ్, డామ్ ఇరిగేషన్, చంద్రయాన్-3 తదితర నమూనాలు ఎంతగానో ఆలోచింపజేశాయి. ముందుగా ఈ ప్రదర్శనను పాఠశాల కరస్పాండెంట్ కె.శ్రీనివాస్ ప్రారంభించారు. విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఇళ్లు అప్పగించకుండానే వాయిదాలా?

ప్రజాశక్తి-వేపగుంట : టిడ్కో ఇళ్లను అప్పగించకుండానే వాయిదాలు చెల్లించాలని బ్యాంకు అధికారులు డిమాండ్ చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఈ మేరకు జోనల్ కమిషనర్ హేమావతిని సోమవారం టిడ్కో హౌసింగ్ బాధితులు కలిసి ఆవేదన వ్యక్తంచేశారు. హౌసింగ్ నిమిత్తం ముందు నగదు చెల్లించామని, అది కాకుండా బ్యాంకు ద్వారా రుణం తీయించి ఇచ్చి నేటికి రెండేళ్లకుపైగా అవుతున్నా తమకు ఇళ్లు అప్పగించలేదని తెలిపారు. ఇప్పుడు బ్యాంకు అధికారులు వచ్చి వాయిదాలు చెల్లించాలని డిమాండ్‌చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై జోనల్ కమిషనర్ స్పందిస్తూ ఎపిడి శ్రీరామ్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

నాగేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ధర్మారావు

ఇగ్నో సెంటర్ పనితీరుపై సమీక్ష

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) గౌరవ కులపతి ఆచార్య నాగేశ్వరరావు సోమవారం విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రాన్ని సందర్శించారు. 11 జిల్లాలలో ఉన్న 12 అధ్యయన కేంద్రాల పనితీరును సమీక్షించారు. ఇగ్నో అడ్మిషన్లు, కోర్సుల నిర్వహణ, సేవలు మొదలైన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు, ఉప సంచాలకులు డాక్టర్ ఇ.కృష్ణారావు, ఇతర ఉద్యోగులు ఉన్నారు.

గొడుగులు పంపిణీ చేస్తున్న నాగరాజు

గొడుగుల పంపిణీ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఆశయాలకు, ఆదేశాలకు అనుగుణంగా దక్షిణ నియోజక వర్గంలో శక్తి వంచన లేకుండా పని చేస్తానని నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు. సోమవారం ఆయన నియోజక వర్గంలోని 29, 31, 36వ వార్డుల ప్రజలకు రానున్న వేసవి కాలం కోసం గొడుగులను పంపిణీ చేశారు. నాయకులు కందుల బదరీనాథ్, కందుల కేదార్ నాథ్, గాజుల శ్రీను, వెంకటేష్, నవీన్, రాజు, వీరయ్య పాల్గొన్నారు.

హాయి గొలిపిన సినీ చిత్ర గీతాలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : సాయి శ్రీ స్వర సంగీత సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. కార్యక్రమానికి సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి, విశాఖ గాయనీ గాయకుల సంస్కృతి సంఘం అధ్యక్షులు భయ్యా శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

భూ కబ్జాలు, భూ తగాదాలపై 6న 'స్పందన'

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరంలోని భూ కబ్జాలు, ఇతర భూ తగాదాల సమస్యలపై ఫిర్యాదులు కోసం ఈ నెల 6న ఉదయం 10:30 గంటల నుండి ఒంటి గంట వరకు ప్రతీ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక స్పందన నిర్వహించనున్నామని నగర పోలీస్ కమిషనర్, అదనపు డిజిపి ఎ.రవి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. భూకబ్జాదారులపై, నకిలీ పత్రాల సృష్టించి మోసం చేయు వారిపై, ప్రభుత్వ భూములు ఆక్రమణ చేయుటకు ప్రయత్నిస్తున్న వారిపై ఫిర్యాదులు స్వీకరించి తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

పలుచోట్ల విఒఎల ఆందోళనలు

విశాఖలో నినాదాలు చేస్తున్న విఒఎలు

పాడేరులో..

కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విఒఎలు సోమవారం విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పలుచోట్ల ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వ తీరును ఖండిస్తూ నినాదాలు చేశారు.

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఎపి వెలుగు విఒఎ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడారు. విఒఎల ఉపాధిని దెబ్బతీసే విధంగా మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ ఉందన్నారు. గ్రామ సమాఖ్యల మెర్జ్ ఆపాలన్నారు. విఒఎల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి.మణి మాట్లాడుతూ హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. స్వావలంబన అమౌంట్‌ను తిరిగి సభ్యులకు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు పి.అప్పయ్యమ్మ, కార్యదర్శి పి.కుంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : వెలుగు వివోఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. 20 సంవత్సరాల కాలంగా పనిచేస్తున్న వెలుగు వివోఏల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, మరో వైపు తొలగించడానికి సర్క్యులర్ విడుదల చేయడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సిహెచ్ రూపాదేవి మాట్లాడుతూ మూడు సంవత్సరాలు విధుల్లో ఉండాలని ఇచ్చిన ఉత్తర్వులపై అనేక దఫాలుగా ఆందోళన నిర్వహించినా, రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం దారుణమన్నారు. రాజకీయ నాయకులు, అధికారుల వేధింపులు విపరీతంగా పెరిగాయని, గ్రామ సంఘాల నుండి చెల్లించాల్సిన 2000 వేతనం వివోల పరిధిలో ఆదాయం లేదని పేరుతో ఇవ్వడానికి అధికారులు అడ్డుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్‌రావు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ మాట తప్పారన్నారు. అనంతరం డిఆర్డిఏ పీడీ ధర్నా శిబిరం వద్దకు వచ్చి వినతి పత్రం స్వీకరించి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి కె లక్ష్మీ ప్రసన్న, భవాని, వెంకటలక్ష్మి , రాము, 11 మండలాల వివోఏలు పాల్గొన్నారు.

రంపచోడవరం : విఒఎల సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రంపచోడవరం ఐటీడీఏ ఎదుట సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో విఏఓలు నిరసన తెలిపారు. అనంతరం రంపచోడవరం ఐటీడీఏ పిఒ సూరజ్ గనోరేకి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ, విఒఎల సంఘం జిల్లా కార్యదర్శి అరగాటి రామకృష్ణ, ఉపాధ్యక్షులు, చంద్రశేఖర్, నరసింహ, మంగ, బసిరమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పాడేరు: వెలుగు వివోఏల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ డిమాండ్ చేశారు. పాడేరు ఐటిడిఏ ఎదురుగా వెలుగు వివోఏల ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, వెలుగు వివోల ఉపాధిని దెబ్బతీసే మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.శిబిరం వద్దకు వచ్చిన వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్బి పోతురాజు, బొండా సన్నిబాబు, వెలుగు వివో ఎల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. భాను. ఎల్.బి రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి పి పోతురాజు, నాయుడు. పాల్గొన్నారు.

అనకాపల్లిలో..

రంపచోడవరంలో పిఒకు వినతిపత్రం అందజేస్తున్న విఒఎలు

మాట్లాడుతున్న అజయ్ కల్లాం

నాణ్యమైన విద్య కోసం కృషి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు అజయ్ కల్లమ్ అన్నారు. అవర్ స్టేట్-అవర్ లీడర్ ఇండియన్ ఇంటెలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో టిఎల్ఎన్ సభామందిరంలో నిర్వహించిన 'పాలనలో కొత్త పంథా-మనకోసం మన వద్దకు సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం' అంశంపై సోమవారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభాధ్యక్షులుగా ఆచార్య టి.షారోన్ రాజు వ్యవహరించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వీసీ ఆచార్య వి.బాల మోహన్ దాస్, ఎమ్మెల్సీ పి.రవీంద్ర బాబు, ఆచార్య టి.తిమ్మారెడ్డి, జి.శాంతమూర్తి, సురేష్ బేత తదితరులు ప్రసంగించారు.

రెండో రోజూ పోలియో చుక్కలు

ప్రజాశక్తి -కశింకోట : కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన రెండో రోజు సోమవారం పోలియో చుక్క పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ విజయశాంతి కార్యక్రమాన్ని పరిశీలించారు. అందరికీ వ్యాక్సిన్ అందిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి హౌస్ మార్కింగ్ చేశామో లేదో పరిశీలించారు. కార్యక్రమంలో వైద్య విస్తరణాధికారి సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్లు సుభాని హనుమంతరావు, ముసిలినాయుడు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ఉండాలి

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరించాలని బుచ్చయ్యపేట ఎస్సై డి. ఈశ్వరరావు సూచించారు. బుచ్చయ్యపేట శివారు నేతవానిపాలెం గ్రామంలో ఆదివారం రాత్రి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు.

ఆటోలపై కేసులు సరికాదు

ప్రజాశక్తి- అనకాపల్లి : ఈనెల 7న ముఖ్యమంత్రి అనకాపల్లి పర్యటన సందర్భంగా అచ్యుతాపురం, మునగపాక, కసింకోట, అనకాపల్లి, పరవాడ, సబ్బవరం మండలాల ఆటో స్టాండ్ దగ్గరికి పోలీస్ శాఖ, ఆర్టీవో ఇన్స్పెక్టర్లు వెళ్లి బలవంతంగా, మీ ఆటో నెంబర్లు ఇవ్వాలని లేని పక్షంలో కేసులు బుక్ చేస్తామని బెదిరించడం సరికాదని జనసేన నాయకులు బుద్ధ రాజేష్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అధికారులు కూడా అధికార పార్టీ గుండాలకు భయపడి ఆటో కార్మికులను బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

అత్యాచారం కేసులో ముద్దాయికి 20 ఏళ్లు కఠిన కారాగార శిక్ష

ప్రజాశక్తి-అనకాపల్లి : బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయికి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, 20 వేల రూపాయల జరిమానా విధిస్తూ విశాఖ ఫోక్స్ కోర్టు తీర్పునిచ్చింది. ఎస్పీ మురళీకృష్ణ అందించిన వివరాలు ప్రకారం... చీడికాడ మండలం, ఖండివరం గ్రామానికి చెందిన ముప్వల స్వామినాయుడు అదే గ్రామానికి చెందిన పదహారేళ్ల బాలికపై అత్యాచారం చేసిన నేరంపై 2018 మే 8న చీడికాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. దీనిపై విశాఖపట్నం పోక్సో కోర్టు మార్చి 4న జైలు శిక్ష జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది.